చదువు

10 ■ e-mail: edc@eenadu.in

హైదరాబాద్ ఈనాడు

బుధవారం డిసెంబరు 6, 2023

తెలుగు టీచర్ అయ్యేదెలా?

బీఏ స్పెషల్ తెలుగు మూడో సంవత్సరం చదువుతున్నా. తెలుగు ఉపాధ్యాయురాలిగా స్థిరపడాలంటే ఏ పరీక్షలు రాయాలి? – వాణిశ్రీ

■ మీరు బీఏ (స్పెషల్ తెలుగు) పూర్తయ్యాక రెండు సంవత్సరాల బీఈడీని తెలుగు మెథడాల జీతో కనీసం 50 శాతం మార్కులతో పూర్తి చేయండి. ఆ తరువాత, సీటెట్ కానీ, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే టెట్ (టీఎస్ టెట్/ ఏపీ టెట్) రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించండి. టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (డీఎస్సీ) నోటిఫికేషన్ వచ్చేవరకు వేచి చూడకుండా, ఇప్పటి నుంచే సన్నద్ధత మొదలుపెట్టండి. రాత పరీక్షలో సాధించిన మార్కులతో తయారుచేసిన మెరిట్ లిస్ట్ ఆధారంగా ఉద్యోగ నియామకాలు జరుగుతాయి. ఉదాహరణకు - తెలంగాణ రాష్ట్ర టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ 80 మార్కులకు ఉంటుంది. ఈ పరీక్షను 160 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలతో కంప్యూటర్‌పై నిర్వహిస్తారు. ఒక్కో సరైన సమాధానానికి 0.5 మార్కులు. జనరల్ నాలెడ్జ్ అండ్ కరెంట్ అఫైర్స్ నుంచి 20, పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్ నుంచి 20, తెలుగు భాష నుంచి 88, టీచింగ్ మెథడాలజీ నుంచి 32 ప్రశ్నలుంటాయి. సీటెట్/ టీఎస్ టెట్/ ఏపీ టెట్‌లో వచ్చిన మార్కులకు 20 శాతం వెయిటేజి ఇచ్చి మొత్తం వంద మార్కులకు మెరిట్ లిస్ట్ తయారు చేస్తారు. ఈ పరీక్ష పుస్తకాల విషయానికొస్తే, మీరు ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు తెలుగు సబ్జెక్టు పుస్తకాలతో పాటు, డిగ్రీ, బీఈడీలో చదివిన ప్రామాణిక పుస్తకాలను బాగా అర్థం చేసుకొని చదివి నోట్సు తయారు చేసుకోండి. జనరల్ నాలెడ్జ్ కోసం మార్కెట్‌లో ఉన్న డీఎస్సీ/ గ్రూప్స్ పుస్తకాలను చదవండి. కరెంట్ అఫైర్స్ కోసం క్రమం తప్పకుండా వార్తాపత్రికలను చదివి నోట్సు తయారుచేసుకోండి. ప్రణాళిక ప్రకారం చదివితే మీ ఆశయాన్ని నెరవేర్చుకోవడం కష్టం కాదు.

– ప్రొ. వెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

ఏపీఎస్సీఎస్సీఎల్, పాడేరులో అకౌంటెంట్లు

పాడేరులోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్, జిల్లా కార్యాలయం- అల్లూరి సీతారామరాజు జిల్లాలో కింది సిబ్బంది నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

■ అకౌంటెంట్ గ్రేడ్-III: 02 ■ డేటా ఎంట్రీ ఆపరేటర్: 02

■ టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-III: 04 **మొత్తం ఖాళీల సంఖ్య:** 08.

అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ. **వయసు:** 35 సంవత్సరాలు మించకూడదు. **వేతనం:** నెలకు అకౌంటెంట్‌కు రూ.27,000. డీఈవోకు రూ.18,500. టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.22,000. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కార్యాలయం, ఏపీఎస్సీఎస్సీఎల్, కలెక్టరేట్ కాంపౌండ్, పాడేరు' చిరునామాకు పంపాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: 08-12-2023. **వెబ్‌సైట్:** https://allurisitharamaraju.ap.gov.in/

ఏపీఎస్సీఎస్సీఎల్, భీమవరంలో..

భీమవరంలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్, జిల్లా కార్యాలయం- పశ్చిమగోదావరి జిల్లాలో 3 పోస్టుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

■ అకౌంటెంట్ గ్రేడ్-III: 02 ■ డేటా ఎంట్రీ ఆపరేటర్: 01

అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ. **వయసు:** 35 సంవత్సరాలు మించకూడదు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 09-12-2023.

వెబ్‌సైట్: https://westgodavari.ap.gov.in/

అనకాపల్లి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో..

అనకాపల్లిలోని జిల్లా మహిళా శిశుసంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం- ఒప్పంద ప్రాతిపదికన అనకాపల్లి జిల్లాలో 23 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

ఉద్యోగాలు: డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, ప్రొటెక్షన్ ఆఫీసర్, లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్, అకౌంటెంట్, సోషల్ వర్కర్, డేటా అనలిస్ట్, అసిస్టెంట్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్, అవుట్‌రీచ్ వర్కర్, డాక్టర్, నర్స్ తదితరాలు.

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీతో పాటు పని అనుభవం. **వయసు:** 42 ఏళ్లు మించకూడదు.

దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'జిల్లా మహిళా, శిశుసంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం, నూకాంబికా ఆలయం వద్ద, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా' చిరునామాకు పంపించాలి. **ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 21-12-2023.

వెబ్‌సైట్: https://anakapalli.ap.gov.in/

వాక్-ఇన్స్

రైట్స్ లిమిటెడ్‌లో ఇంజినీర్ పోస్టులు

గుడ్‌గావ్‌లోని రైట్స్ లిమిటెడ్- 6 కాంట్రాక్టు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

■ ఇంజినీర్ (మెటలర్జీ/ మెకానికల్): 04 ■ ఇంజినీర్ (ఎలక్ట్రికల్): 02

అర్హత: సంబంధిత విభాగంలో బ్యాచిలర్ డిగ్రీతో పాటు పని అనుభవం.

ఎంపిక: ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15.12.2023. **ఇంటర్వ్యూ తేదీ:** 18.12.2023.

వేదిక: రైట్స్ కోల్‌కతా కార్యాలయం. **వెబ్‌సైట్:** https://www.rites.com/Career

ప్రవేశాలు

ఎస్ఆర్ఎం జాయింట్ ఇంజినీరింగ్ ఎంట్రన్స్ ఎగ్జామ్

చెన్నైలోని ఎస్ఆర్ఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ- 2024 విద్యా సంవత్సరానికి ఎస్ఆర్ఎం జాయింట్ ఇంజినీరింగ్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ 2024 ద్వారా బీఈ, బీటెక్‌లో ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

అర్హత: కనీసం 60% మార్కులు 10+2(ఫిజిక్స్/ మ్యాథమెటిక్స్/ కెమిస్ట్రీ/ బయోటెక్నాలజీ/ బయాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఇన్ఫర్మేటిక్స్ ప్రాక్టీసెస్/ ఇంజినీరింగ్ గ్రాఫిక్స్/ బోటనీ/ జువాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి. **ఎంపిక :** ఎంట్రన్స్ పరీక్ష ఆధారంగా.

దరఖాస్తులకు చివరి తేదీ (ఫేజ్ 1): 13.04.2024.

ఫేజ్ 1 మెయిన్స్: 19, 20, 21.04.2024.

దరఖాస్తులకు చివరి తేదీ (ఫేజ్ 2): 15.06.2024.

ఫేజ్ 2 మెయిన్స్: 21, 22, 23.06.2024.

వెబ్‌సైట్: https://www.srmist.edu.in/admissionnindia/engineering/

శరీర భాష.. చక్కగా ఇలా!

ఇంటర్వ్యూ ఏదైనా.. అభ్యర్థి ఇచ్చే జవాబులతోపాటు అతడి విజయంలో ముఖ్యపాత్ర పోషించే మరో కీలక అంశం బాడీ లాంగ్వేజ్! అసలు మన గురించి మన మాటలకంటే శరీర భాషే ఎక్కువగా చెప్పగలుగుతుంది అంటే అతిశయోక్తి కాదేమో! అందుకే సరైన శరీర భాషను సాధన చేయడం అభ్యర్థులకు అవసరం. అకడమిక్ ఇయర్ పూర్తవుతూ ఇంటర్వ్యూలు అధికంగా జరుగుతున్న ఈ సమయంలో మరి ఈ అంశం గురించి వివరంగా తెలుసుకుందామా!

శరీర భాష చాలా విషయాలను చెప్పకనే చెబుతుంది. కళ్లు, చేతులు, నడక, కూర్చునే తీరు.. ఇలా ప్రతి కదలికా బాడీ లాంగ్వేజ్‌లో ఓ ప్రత్యేక పాత్ర పోషిస్తుంది. వీటన్నింటినీ చక్కగా సమన్వయం చేసుకోవడం ద్వారా ముఖాముఖి సమయాల్లో మెరుగైన ప్రదర్శన ఇవ్వగలుగుతాం. సందర్భానికి తగిన విధంగా హుందాగా, ఆత్మవిశ్వాసంతో కనిపిస్తాం.

వినేటప్పుడు..

మాట్లాడటం మాత్రమే కాదు, వినడం కూడా ఒక కళే. ఎదుటివారు చెప్పేది సాంతం వినడం, అర్థం చేసుకోవడం, అప్పుడే తిరిగి జవాబు ఇవ్వడమనేది తప్పక సాధన చేయాల్సిన విషయం. మన గురించి చెప్పుకోవాలి అనుకోవడం, తెలిసిన సబ్జెక్టు మాట్లాడేయాలి అనుకోవడం, ఆ కంగారులో సరిగా వినకపోవడం అనేది సాధారణంగా జరుగుతుంటాయి. కానీ వీలైనంతగా ఆ తప్పులను చేయకుండా ఉండటం సాధన చేయాలి. ఇంటర్వ్యూవర్ అభ్యర్థి అర్హత, అనుభవం తోపాటు ఇంటర్‌పర్సనల్ స్కిల్స్‌ను కూడా అంచనా వేస్తారు. ఇందులో వినడమనేది ఒక ముఖ్య విషయం.

● అప్రమత్తంగా ఉండటం, అవసరమైనప్పుడు తక్షణం స్పందించడం ఇక్కడ ప్రధాన లక్ష్యం. జవాబులు ఇచ్చేటప్పుడు చిన్నగా ముందుకు వంగి మాట్లాడటం ద్వారా మనం ఆసక్తిగా, సంభాషణలో మిళితమై ఉన్నట్లు కనిపించవచ్చు. సందర్భాన్ని బట్టి చిన్నగా తల ఆడించడం కూడా ఇందులో భాగం.

కూర్చునే తీరు



శరీర బరువును మనం ఏ కోణంలో ఉంచుతున్నాం అనే అంశం కూడా చాలా ముఖ్యం. నిటారుగా కూర్చోవడం, భుజాలను రిలాక్స్‌డ్‌గా ఉంచడం, కాళ్లను దగ్గరగా ఉంచుకోవడం.. ఇవన్నీ పాటించడం అవసరం. అభ్యర్థి అందరితోనూ సులభంగా కలిసిపోతాడా, నలుగురిలోనూ మాట్లాడేందుకు ఇబ్బంది పడతాడా, చెప్పే జవాబుల్లో ఎంతవరకూ నిజం ఉంది, వ్యక్తిత్వం ఎటువంటిది.. వంటివన్నీ కూర్చునే తీరుతో అంచనా వేయొచ్చు.

చేతులు

మనమే కాదు.. మన చేతులు కూడా మాట్లాడతాయి తెలుసా? చెబుతున్న అంశానికి తగిన విధంగా చేతులను కదిలించడం ద్వారా మన సమాధానాలను మరింత స్థిరంగా తెలియజేయవచ్చు. అలాగే మాట్లాడటం ఆపినప్పుడు చేతులను న్యూట్రల్ పొజిషన్‌లో ఉంచడం ద్వారా వినడంపై ఏకాగ్రత పెంచవచ్చు. ఎదురుగా ఉన్న టేబుల్ లేదా డెస్క్‌పై కుదిరితే చేతులను రెస్ట్ పొజిషన్‌లో ఉంచుకోవచ్చు. అదే సమయంలో మరీ అధికంగా ఉపయోగించకుండా జాగ్రత్త వహించడం అవసరం, అలా చేస్తే ఎదుటి వారి ఏకాగ్రత మనం మాట్లాడే అంశం మీద నుంచి పక్కకు వెళ్లే పరిస్థితి తలెత్తుతుంది.

తిరిగి వెళ్లేటప్పుడు..

రావడం ఎంత ఆత్మవిశ్వాసంతో లోపలికి అడుగుపెడతామో.. వెళ్లేటప్పుడు కూడా అంతే హుందాగా వెళ్లడం ద్వారా ఇంటర్వ్యూవర్ వద్ద మంచి అభిప్రాయాన్ని కొనసాగించవచ్చు. చక్కని చిరునవ్వు, కరచాలనంతో తిరిగి వెళ్లేటప్పుడు 'థాంక్యూ' చెప్పవచ్చు. గది తలుపు మూసేటప్పుడు కూడా ఇదేవిధంగా ఉండాలి.

సాధనతో..

ఇంటర్వ్యూలకు సమాధానాలు ఎలా అయితే సాధన చేస్తామో బాడీ లాంగ్వేజ్‌ను కూడా అదే విధంగా సాధన చేయడం అవసరం. అప్పుడే మెరుగైన ప్రదర్శన కనబరచగలం. నిజానికి మనసులో భయం ఉన్నా నిరంతరం సాధన చేయడం ద్వారా దీన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో కనిపించవచ్చు. ఇందుకు ఆన్‌లైన్‌లో వివిధ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో చాలా కోర్సులు సైతం అందుబాటులో ఉన్నాయి.

కళ్లలోకి చూడటం

ఇంటర్వ్యూ ప్యానెల్‌లో ఎందరు ఉన్నా అందరితోనూ కళ్లలోకి నేరుగా చూస్తూ మాట్లాడటం అత్యంత ప్రధానమైన అంశం. ఇది మన ఆత్మవిశ్వాసాన్ని, మనమిచ్చే జవాబులపై మనకున్న నమ్మకాన్ని తెలియజేస్తుంది. గది పైకప్పు వైపు, మూలలవైపు చూడటం, పదే పదే ఫోన్ లేదా వాచ్ చూసుకోవడం, మాట్లాడేటప్పుడు తరచూ కళ్లు మూసుకోవడం, ఎదుటి వారి కళ్లలోకి చూడలేకపోవడం అనేది మనసులోని ఆందోళనలను, ఆత్మవిశ్వాస కొరతను సూచిస్తుంది. అలా అని చూపు తిప్పుకోకుండా అలాగే చూస్తూ ఉండిపోతే ఎదుటివారిని కొంత ఇబ్బందికి గురిచేసే ప్రమాదం ఉన్నందున సందర్భానికి తగిన విధంగా, వారిని ఇబ్బంది పెట్టకుండా చూడటం అవసరం.



● ఐ కాంటాక్ట్‌కు ఎందుకు అంత ప్రాముఖ్యం అంటే ఎదుటివారి కళ్లలోకి చూస్తూ మాట్లాడినప్పుడే వారు నిజంగా మనతో సంభాషణలో మమేకం కాగలరు. ఎంత ఇంటర్వ్యూ అయినా అది చివరికొచ్చేసరికి ఒక సంభాషణగానే మిగులుతుంది. అందుకే మన ఆసక్తినీ, ఆత్మవిశ్వాసాన్నీ వ్యక్తపరిచే ఐ కాంటాక్ట్ విషయంలో అశ్రద్ధ వహించకూడదు.

చిరునవ్వు

ఇంటర్వ్యూ గదిలోకి వెళ్లిన దగ్గర్నుంచి చిరునవ్వుతో పలకరించడం, ప్రశ్నలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపించడం, అవసరమైనప్పుడు ఆ నవ్వును కొనసాగించడం ద్వారా అక్కడి వాతావరణాన్ని తేలికపరచొచ్చు. ఒక మంచి సానుకూల వాతావరణంలో సంభాషణ జరిగితే వచ్చే ఫలితాలు కూడా ఆశావహంగా ఉంటాయనేది నిపుణుల సూచన. అదే సమయంలో సాంకేతిక అంశాలు, సీరియస్ అంశం మాట్లాడేటప్పుడు ఆ సందర్భానికి తగిన విధంగా ముఖకవళికలు ఉండటం అవసరం.

ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) 102 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఇంటర్మీడియట్, టైపింగ్, షార్ట్‌హ్యాండ్ అర్హతలతో ప్రముఖ సంస్థలో కొలువు సాధించాలని ఆశించేవాళ్లు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులను కంప్యూటర్ ఆధారిత పరీక్ష, స్కిల్ టెస్ట్ ద్వారా ఎంపిక చేస్తారు.

ఇగ్నోలో ఉద్యోగాలకు సిద్ధమా?

జూనియర్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్ (జేఏటీ): 50 ఉద్యోగాలు. వీటిలో అన్‌రిజర్వ్‌డ్‌కు 19, ఎస్సీలకు 08, ఎస్టీలకు 04, ఓబీసీలకు 14, ఈడబ్ల్యూఎస్‌లకు 05 కేటాయించారు. అభ్యర్థులు 10+2 లేదా తత్సమాన పరీక్ష పాసవ్వాలి. కంప్యూటర్‌పై ఇంగ్లిష్‌లో నిమిషానికి 40 పదాలు/ హిందీలో నిమిషానికి 35 పదాలు టైప్ చేయగలగాలి. డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుంది. 21.12.2023 నాటికి గరిష్ఠ వయసు 18-27 సంవత్సరాల మధ్య ఉండాలి.

స్టెనోగ్రాఫర్: 52 ఖాళీలు. వీటిల్లో అన్‌రిజర్వ్‌డ్‌కు 23, ఎస్సీలకు 07, ఎస్టీలకు 03, ఓబీసీలకు 14, ఈడబ్ల్యూఎస్‌లకు 05 కేటాయించారు. అభ్యర్థులు 10+2 లేదా తత్సమాన పరీక్ష పాసవ్వాలి. కంప్యూటర్‌పైన ఇంగ్లిష్‌లో నిమిషానికి 40 పదాలు/ హిందీలో నిమిషానికి 35 పదాలు టైప్ చేయగలగాలి.

◆ షార్ట్‌హ్యాండ్‌లో నిమిషానికి 80 పదాల వేగం ఉండాలి. డిగ్రీ పాసై, కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యమిస్తారు. 21.12.2023 గరిష్ఠ వయసు 18-30 సంవత్సరాల మధ్య ఉండాలి.

అన్‌రిజర్వ్‌డ్, ఓబీసీ అభ్యర్థులకు దరఖాస్తు రుసుము రూ.1000. ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్, మహిళలు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు రూ.600. గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీ (ఎన్‌సీఎల్)కు 3 ఏళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు 10-15 ఏళ్లు, ఎక్స్‌సర్వీస్‌మెన్‌కు 3 ఏళ్ల సడలింపు ఉంటుంది.

ఎంపిక: అభ్యర్థుల ఎంపిక రెండు దశల్లో జరుగుతుంది.

◆ టైర్-1లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ)ను రెండు పోస్టులకూ కలిపి నిర్వహిస్తారు. ప్రశ్నపత్రం హిందీ/ఇంగ్లిష్ భాషల్లో ఉంటుంది.

టైర్-1: (జేఏటీ, స్టెనోగ్రాఫర్ పోస్టులకు): దీంట్లో 5 సెక్షన్లు ఉంటాయి. సెక్షన్-1లో మేథమెటికల్ ఎబిలిటీస్-30 మార్కులు, సెక్షన్-2లో రీజనింగ్ అండ్ జనరల్ ఇంటెలిజెన్స్-30 మార్కులు, సెక్షన్-3లో హిందీ/ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్-30 మార్కులు, సెక్షన్-4లో జనరల్ అవేర్‌నెస్-30 మార్కులు, సెక్షన్-5లో కంప్యూటర్ నాలెడ్జ్-30 మార్కులు ఉంటాయి.

టైర్-2: ఇది రెండు పోస్టులకు వేర్వేరుగా ఉంటుంది. టైర్-1లో ఎంపికైనవారికి టైర్-2లో హిందీ లేదా ఇంగ్లిష్ భాషల్లో స్కిల్ టెస్ట్ నిర్వహిస్తారు.

◆ జూనియర్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్ పోస్టుకు స్కిల్/ టైపింగ్ టెస్ట్ ఉంటుంది. ఇంగ్లిష్‌లో టైపింగ్ వేగం నిమిషానికి 40 పదాలు లేదా హిందీలో 35 పదాలు ఉండాలి.

◆ స్టెనోగ్రాఫర్ పోస్టుకు టైర్-2లో స్కిల్ టెస్ట్ (స్టెనోగ్రఫీ, టైపింగ్) నిర్వహిస్తారు. ఇది హిందీ లేదా ఇంగ్లిష్ భాషల్లో ఉంటుంది. స్టెనోగ్రఫీలో నిమిషానికి 80 పదాల వేగం ఉండాలి. ఇంగ్లిష్‌లో టైపింగ్ వేగం నిమిషానికి 40 పదాలు లేదా హిందీలో 35 పదాలు ఉండాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: 21.12.2023

దరఖాస్తు సవరణ తేదీలు: 22–25 డిసెంబరు, 2023 **వెబ్‌సైట్:** https://exams.nta.ac.in/

టైర్-1లోని సెక్షన్లు

◆ **మ్యాథమెటికల్ ఎబిలిటీస్:** నంబర్ సిస్టమ్స్, ఆల్జీబ్రా, జామెట్రీ, మెన్సురేషన్, ట్రిగనోమెట్రీ, స్టాటిస్టిక్స్-ప్రాబబిలిటీ.. మొదలైన అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు.

◆ **రీజనింగ్ అండ్ జనరల్ ఇంటెలిజెన్స్:** వెర్బల్-నాన్‌వెర్బల్, వెన్‌డయాగ్రమ్స్, నంబర్ సిరీస్, క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్, ఎమోషనల్, సోషల్ ఇంటెలిజెన్స్, వర్డ్ బిల్డింగ్, కోడింగ్-డీకోడింగ్, న్యూమరికల్ ఆపరేషన్స్.. మొదలైన అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి.

◆ **ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్:** ఒకాబ్యులరీ, గ్రామర్, సెంటెన్స్ స్ట్రక్చర్, సినానిమ్స్, యాంటనిమ్స్, స్పాట్ ద ఎర్రర్, ఫిల్ ఇన్ ద బ్లాంక్స్, స్పెల్లింగ్స్, డిటెక్టింగ్ మిస్-స్పెల్ట్ వర్డ్స్, ఇడియమ్స్, ఫ్రేజెస్, యాక్టివ్ పాసివ్ వాయిస్ ఆఫ్ వెర్బ్స్, కాంప్రహెన్షన్ పాసేజ్‌ల నుంచి ప్రశ్నలు అడుగుతారు.

◆ **జనరల్ అవేర్‌నెస్:** దీంట్లోని ప్రశ్నలు పరిసరాల పట్ల అభ్యర్థికి ఉంటే అవగాహన, పరిజ్ఞానాన్ని పరీక్షించేలా ఉంటాయి. దేశ చరిత్ర, సంస్కృతి, భౌగోళిక పరిస్థితులు, ఆర్థిక వ్యవస్థ, శాస్త్రీయ పరిశోధనలపై ప్రశ్నలు ఇస్తారు.

◆ **కంప్యూటర్ నాలెడ్జ్:** కంప్యూటర్ బేసిక్స్, వర్కింగ్ విత్ ఇంటర్నెట్ అండ్ ఈ-మెయిల్స్, ఈ-బ్యాంకింగ్, సైబర్ సెక్యూరిటీ.. మొదలైన అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

ఆపరేషన్స్

సంస్థ: ఉడ్‌బాక్స్ **స్టైపెండ్:** నెలకు రూ.10,000 **దరఖాస్తు గడువు:** 11 డిసెంబరు **అర్హతలు:** ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, గూగుల్ సూట్ నైపుణ్యాలు internshala.com/i/f8a7a5

కస్టమర్ అక్విజిషన్

సంస్థ: స్నోమిస్ట్ హాలిడేస్ అండ్ అడ్వెంచర్ టూరిజమ్స్ **స్టైపెండ్:** నెలకు రూ.5,000 **దరఖాస్తు గడువు:** 12 డిసెంబరు **అర్హతలు:** ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, హిందీ, తెలుగు మాట్లాడటం, మార్కెటింగ్, ఎంఎస్-ఎక్సెల్, నెగోషియేషన్ అండ్ ప్రాబ్లమ్ సాల్వింగ్, సేల్స్ నైపుణ్యాలు internshala.com/i/90229d

యూఐ/యూఎక్స్ డిజైన్

సంస్థ: ఎర్రర్ టెక్నాలజీస్ **స్టైపెండ్:** నెలకు రూ.10,000 **దరఖాస్తు గడువు:** 12 డిసెంబరు **అర్హతలు:** అడోబ్ క్రియేటివ్ సూట్, ఫిగ్మా, ర్యాపిడ్ ప్రోటోటైపింగ్, యూఐ అండ్ యూఎక్స్ డిజైన్, యూజర్ ఇంటర్‌ఫేస్ డెవలప్‌మెంట్, వైర్‌ఫ్రేమింగ్ నైపుణ్యాలు * internshala.com/i/084ecb

ఆర్గనైజేషనల్ సైకాలజీ

సంస్థ: డీప్‌థాట్ ఎడ్యుటెక్ వెంచర్స్ **స్టైపెండ్:** నెలకు రూ.18,000 **దరఖాస్తు గడువు:** 14 డిసెంబరు **అర్హతలు:** ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ నైపుణ్యం internshala.com/i/2bb2a4

సేల్స్

సంస్థ: క్యూలెర్న్‌సెప్ట్ **స్టైపెండ్:** నెలకు రూ.10,000 **దరఖాస్తు గడువు:** 14 డిసెంబరు **అర్హతలు:** ఇంగ్లిష్ మాట్లాడటం, మార్కెటింగ్, సేల్స్, సేల్స్ పిచ్ నైపుణ్యాలు internshala.com/i/b3f9cd

వీడియో జాకీయింగ్

సంస్థ: హాట్‌నాట్ **స్టైపెండ్:** నెలకు రూ.3,000 **దరఖాస్తు గడువు:** 15 డిసెంబరు **అర్హతలు:** ఇంగ్లిష్ మాట్లాడటం, ఫ్యాషన్ స్టైలింగ్, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు internshala.com/i/7a9919

క్వాలిటీ అస్యూరెన్స్

సంస్థ: రిజల్ **స్టైపెండ్:** నెలకు రూ.10,000-15,000 **దరఖాస్తు గడువు:** 14 డిసెంబరు **అర్హతలు:** క్వాలిటీ అస్యూరెన్స్/ క్వాలిటీ కంట్రోల్, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ నైపుణ్యాలు internshala.com/i/80b008

సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్

సంస్థ: మార్‌కమోర్ కన్సల్టింగ్ **స్టైపెండ్:** నెలకు రూ.5,000 **దరఖాస్తు గడువు:** 15 డిసెంబరు **అర్హతలు:** సోషల్ మీడియా మార్కెటింగ్, ఎస్ఈఓ నైపుణ్యాలు internshala.com/i/c28fc7

వర్క్ ఫ్రమ్ హోమ్

డిజిటల్ అమిగోస్

1. డిజిటల్ మార్కెటింగ్

స్టైపెండ్: నెలకు రూ.4,000 **దరఖాస్తు గడువు:** 15 డిసెంబరు **అర్హతలు:** డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎస్ఈఓ, ఎస్ఈఓం, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు internshala.com/i/9e95ed

2. గ్రాఫిక్ డిజైన్

స్టైపెండ్: నెలకు రూ.3,000 **దరఖాస్తు గడువు:** 15 డిసెంబరు **అర్హతలు:** అడోబ్ ఇలస్ట్రేటర్, ఇన్‌డిజైన్, ఫొటోషాప్, కోరల్‌డ్రా నైపుణ్యాలు internshala.com/i/6ab79a

రైడ్‌యు లాజిస్టిక్స్ యూజీ

1. ఏడబ్ల్యూఎస్ డెవోప్స్ ఇంజినీరింగ్

స్టైపెండ్: నెలకు రూ.15,000-20,000 **దరఖాస్తు గడువు:** 15 డిసెంబరు **అర్హతలు:** ఏడబ్ల్యూఎస్ నైపుణ్యం internshala.com/i/5b4e69

2. కంటెంట్ రైటింగ్

స్టైపెండ్: నెలకు రూ.6,000-8,000 **దరఖాస్తు గడువు:** 15 డిసెంబరు **అర్హతలు:** కంటెంట్ రైటింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు internshala.com/i/d25839